

ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

సమస్యలు, అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

హైదర్‌నగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, వివేకాందనగర్, కూకట్‌పల్లి(పార్ట్) డివిజన్లలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగం, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని, విధి నిర్వహణలో అలసత్వం చేయవద్దన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికితీసుకురావాలని సూచించారు. చేయాల్సిన, పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలన్నారు. వర్షాకాలం వచ్చేలోపు అన్ని పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్లమరమ్మతుల విషయంలో ఆలస్యం చేయకుండ వెంటనే పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్దన్‌గౌడ్, డీఈలు రమేష్, నిఖిల్, ఏఈలు రాజీవ్, శ్రావణి, సాయి ప్రసన్న పాల్గొన్నారు.



కార్పొరేటర్‌కు సమస్యలు వివరిస్తున్న ముస్లిం మహిళలు

ఓల్డు బోయినపల్లిలో కార్పొరేటర్ పర్యటన

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఓల్డు బోయినపల్లి డివిజన్‌లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు బస్తీలలో పాదయాత్రను చేపట్టినట్లు కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు.సోమవారం ఉదయం డివిజన్ పరిధి హస్మత్‌పేట, మాలబస్తీ, అబ్రార్‌నగర్ స్థానిక నాయకులతో కలిసి బస్తీల్లో పర్యటించి అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రెండు బస్తీలలో సరిపడా నీరు రావడం లేదని, లో ప్రెషర్ సమస్య, సీసీ రోడ్లు కావాలని, కొన్ని ప్రాంతాలలో వీధి దీపాలు కావాలని, మరి కొన్ని ప్రాంతాలలో సింగిల్ ఫేస్ నుంచి త్రీ ఫేస్‌కు మార్చాలని బస్తీ వాసులు కార్పొరేటర్‌కు విన్నవించారు. సమస్యలు విన్న కార్పొరేటర్ సంబదిత అధికారులకు సమస్యలను వివరించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ లైన్ ఇన్‌స్పెక్టర్ సురేష్ కృష్ణ, లైన్‌మెన్ మల్లేష్, రామారావు, వాటర్ వర్క్స్ విభాగం నుంచి లక్ష్మణ్, ఓం ప్రకాష్, రమేష్, శానిటేషన్ నుంచి చైతన్య, శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ ఎజాజ్, యూసూఫ్, అర్షద్, చాంద్, అనీఫ్, అఫ్సర్, ఉస్మాన్, అర్మాన్, హరినాథ్, జంగయ్య, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి పోచయ్య, మోహన్ ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కూకట్‌పల్లి సీఐ

చలివేంద్రం ప్రారంభం

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఓమ్నీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం కూకట్‌పల్లి సీఐ రాజేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో హస్పిటల్స్ సీఓ డా. వారిస్, ఎస్‌ఐ రామకృష్ణ, జీఎం శ్రీనివాస్, హెచ్‌ఆర్ విజయ్, ఆసిఫ్ ఖాన్, కృష్ణారెడ్డి అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

నిజాంపేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతులను సోమవారం అందజేశారు. ప్రతిభ కనబరిచిన ప్రగతినగర్‌లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రం, నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ప్రగతినగర్ అధ్యక్షుడు సీహెచ్ కామయ్య, సభ్యులు శేషగిరిరావు ఆధ్వర్యంలో కార్యక్రమం

సివిల్ ఇంజనీర్‌కు వేతనం అందజేత

షాపూర్‌నగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): సివిల్ ఇంజనీరింగ్‌కు రావలసిన వేతనాన్ని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మికనాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అందజేశారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అరుణ్ ప్రాజెక్టు మార్క్ ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజనీర్‌గా రామ్మోహన్ పనిచేస్తున్నాడన్నారు. ఆ సంస్థ 2024 నుంచి వేతనం ఇవ్వడం లేదని తనను కలిసి ఆవేదన వెలిబుచ్చాడన్నారు. దీంతో పరిశ్రమ మేనేజర్‌ను పలుమార్లు కలిసి రూ.80 వేల వేతనాన్ని ఇప్పించినట్లు తెలిపారు. రవిసింగ్‌కు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

అధ్వానంగా అంతర్గత రహదారులు

- గుంతల రోడ్లతో వాహనదారుల ఇబ్బందులు
- రోడ్లు మరమ్మతులు చేయాలని స్థానికులు



కూకట్‌పల్లి డివిజన్‌లో గుంతలమయంగా మారిన ప్రకాశ్‌నగర్ రోడ్డు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి కేరాఫ్‌గా పిలుచుకునే కూకట్‌పల్లిలోని పలు అంతర్గత రహదారులు గుంతల మయంగా మారాయి. ఒకవైపు నీటి లీకేజీల కారణంగా ప్రధాన రోడ్లలో ఉన్న గుంతల్లో ఎప్పుడు నీరు నిలిచిఉంటుంది. అకాల వర్షాలతో కురిసిన నీరు చాల చోట్ల ప్రధాన రోడ్లపై ఏరులై పారుతుంది. వర్షం నీరు రోడ్లపై పారకుండా చాల చోట్ల వరదకాలువల ద్వారా నీటిని చెరువులవైపు మళ్లించారు. అయినప్పటికి ప్రధాన రోడ్డు కూడా గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం నీరు రోడ్లపై ఉన్నప్పుడు ప్రయాణం చేస్తున్న వాహనదారులు నరకయాతన పడుతున్నారు.

గుంతలతో ప్రకాశ్‌నగర్ రోడ్డు..

కూకట్‌పల్లిలో వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ మీదుగా ప్రకాశ్‌నగర్ వైపు ప్రతిరోజు వేలాది మంది ప్రయాణం చేస్తుంటారు. చేపల మార్కెట్ కూడా అదే రోడ్డులో ఉండటంతో కూకట్‌పల్లివాసులు ఎంతో మంది అదే రోడ్డులో రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికే రోడ్డు చాల వరకు దెబ్బతనడంతో రోడ్డు కాస్త గుంతల రోడ్డుగా మారింది. అదే రోడ్డులో ఎప్పుడు నీటి లీకేజీలు కావడంతో ఎప్పుడు రోడ్డు మీద నీరు ఉంటుంది. అకాల వర్షాలతో గుంతల రోడ్డులో ప్రయాణం చేయాలంటే వాహనదారులకు నరకప్రాయంగా మారింది. ఒకవైపు గుంతలు.. మరోవైపు బురదనీటిలో ప్రయాణం ఇబ్బందులు పడుతున్నారు.

రోడ్డు బాగు చేయండి

షాపూర్, జగద్గిరిగుట్ట ప్రాంతాల నుంచి నిత్యం ఎంతో మంది ప్రకాశ్‌నగర్ రోడ్డుగుండా ప్రయాణం చేస్తుంటారు. కూకట్‌పల్లి నుంచి కూడా ప్రజలు ఇదే దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. చాల రోజులుగా రోడ్డు గుంతలమయంగా మారినా ఎవరు పట్టించుకోవడంలేదు. నీటి లీకేజీలతో రోడ్డు మధ్యలో ఎప్పుడు నీరు నిలిచి ఉంటుంది. ఈ రోడ్డులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన రోడ్డుకు మరమ్మతులు చేయండి.

\- సంతోష్, కూకట్‌పల్లి

త్వరలో పనులు ప్రారంభిస్తాం..

కూకట్‌పల్లి డివిజన్ ప్రకాశ్‌నగర్ రోడ్డు చాల వరకు దెబ్బతిని గుంతలమయంగా మారింది. ఈ రోడ్డుకు సంబంధించి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయి. వీలైనంత త్వరగా ప్రకాశ్‌నగర్ రోడ్డు పనులు ప్రారంభిస్తాం.

-సాయి ప్రసన్న,
ఏఈ కూకట్‌పల్లి జీహెచ్‌ఎంసీ



శ్మశాన వాటిక అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఎమ్మెల్యే చొరవతోనే అభివృద్ధి పనులు

- కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతోనే అభివృద్ధి పనులకు కావలసిన నిధులు మంజూరవుతున్నాయని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ముదిరాజ్ కులస్థుల శ్మశాన వాటికి అభివృద్ధికి రూ.15 లక్షలు మంజూరు కావడంతో సోమవారం ఆ పనులను కార్పొరేటర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్మశాన వాటికలను సందర్శించి వాటి అభివృద్ధికి నిధులు ఇవ్వాలని జడ్సీని కోరగా నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఆ నిధులతోనే పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రాము, కష్యరాజు, శ్రీను, కీర్తి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భరత్‌నగర్ మార్కెట్‌లో గుట్టలుగా పేరుకుపోయిన చెత్త



భరత్‌నగర్ మార్కెట్‌లో పేరుకు పోయిన చెత్త



పేరుకు పోయిన చెత్త కారణంగా ఇబ్బంది పడుతున్న వాహనదారులు

- కంపు భరించలేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

ఫతేనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ మార్కెట్‌లో చెత్త పేరుకు పోయి కంపుకొడుతోంది. ఎప్పటికప్పుడు చెత్తను తీసి దూర ప్రాంతాలకు తరలించాల్సిన పారిశుద్య సిబ్బంది ఎవ్వరు పట్టించుకోక పోవడంతో చెత్త గుట్టలుగా పేరుకుపోతోంది. భరత్‌నగర్ మార్కెట్‌లో కూరగాయలను కొనుగోలు చేసేందుకు పరిసర ప్రాంత ప్రజలే కాకుండా మార్కెట్‌కు దగ్గర్లో ఉన్న కూరగాయల చిరు వ్యాపారులు ఇక్కడ కూగాయలను కొనుగోలు చేసుకుని వెళతుంటారు. నిత్యం కొనుగోలు దారులు, వ్యాపారులతో రద్దీగా ఉండే మార్కెట్‌లో చెత్తను తొలగించనని కారణంగా వినియోగదారులు ముక్కులు మూసుకుని కూరగాయలను కొనుగోలు చేయాల్సి వస్తోంది.

ఇప్పటికైన అధికారులు స్పందించి మార్కెట్‌లో చెత్త పేరుకు పోకుండా ఎప్పకప్పుడు తొలగించాలని స్థానికులు చిరు వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఫ్రెండ్స్ కాలనీ వాసులతో కలిసి పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ డివిజన్ ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం ఫ్రెండ్స్ కాలనీలో పర్యటించి కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, మహిళలతో కలిసి చలో వరంగల్ పోస్టరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కర్రె జంగయ్య, హరినాథ్, మహిళ అధ్యక్షురాలు లలిత, నాయకులు ఐలేష్, చందర్, మట్టి శ్రీను, నగేష్, రమేష్‌గౌడ్, రెబ్బల రవి, పోచయ్య, పిట్ల రాజ్‌కుమార్, యాదగిరి బాలరాజు పాల్గొన్నారు.

సామాజిక సేవ చేస్తాం

- డీసీపీ సురేష్‌కుమార్

బాలానగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): వేసవిలో పేదలు, ప్రయాణికులు, పాదచారుల దప్పిక తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని బాలానగర్ డీసీపీ సురేశ్ కుమార్ అన్నారు. బాలానగర్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాలానగర్ ఏసీపీ హనుమంతారావు, సీఐ నర్సింహ్మారాజుతో కలిసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో శాంతి భద్రతలను కాపాడుతూనే సామాజిక సేవలో సైతం పోలీసులు పాలు పంచుకోవాలనే సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే సీఐ నర్సింహ రాజు నేతృత్వంలో చేపట్టిన సేవ, అవగాహన కార్యక్రమాలతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు మంచి ఫలితాలనిస్తోందని సీఐ సేవలను అభినందించారు. కార్యక్రమంలో సీఐ నర్సింహరాజు, బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్, డీఐ నాగిరెడ్డి, ఎస్‌ఐ హాజీ మియా, సిబ్బంది పాల్గొన్నారు.



నర్సాపూర్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం చిన్నారులకు నీరు అందజేస్తున్న డీసీపీ



కూకట్‌పల్లి ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్‌తో ఏపీ హజ్ కమిటీ సభ్యులు

జనసేన ఇన్‌-చార్జిని కలిసిన హజ్ కమిటీ సభ్యులు

హైదర్‌నగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌ను ఆంధ్రరాష్ట్ర హజ్ కమిటీ సభుడు, జనసేన పార్టీ నాయకుడు అబిద్ మీర్జా, జనసేన పార్టీ పొలిట్‌బ్యూరో మెంబర్ ఆరాంఖాన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రేమ్‌కుమార్ హజ్ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

రాయదుర్గం, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రాయదుర్గం మధురానగర్‌లో నివసిస్తున్న బహదుర్(49) ఓ హోటల్‌లో వంట పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నేపాల్‌కు చెందిన బహదుర్‌కు ఇద్దరు భార్యలు ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితం మధురానగర్‌కు వచ్చి చిన్న భార్యతో కలిసి నివసిస్తున్నారు. అతడి స్వగ్రామంలో మొదటి భార్య, ముగ్గురు పిల్లలు ఉంటున్నారు. తన ఊరిలో భూమి కొనేందుకు, ఇల్లు కట్టేందుకు, పిల్లల చదువు కోసం అప్పులు చేశాడు. అప్పు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి ఎక్కువ కావడంతో మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 2 గంటల సమయంలో తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై మృతుడి మొదటి భార్య కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

24 నుంచి చిత్రలేఖనంలో శిక్షణ

నిజాంపేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో చిత్రలేఖనంలో వేసవి శిక్షణ తరగతులు ఈ నెల 24 నుంచి మే 20 వరకు నిర్వహిస్తున్నామని సంస్థ నిర్వాహకుడు సత్యవోలు రాంబాబు తెలిపారు. ఇదే రోజు నుంచి మొదలయ్యే కార్యక్రమంలో డ్రాయింగ్ వాటర్ కలర్, పెయింటింగ్, ఆయిల్ పెయిటింగ్ ఆక్రిలిక్ కలర్‌పెయింటింగ్, ప్రొట్రైట్ డ్రాయిం గ్, ఆనాటమీ డ్రాయింగ్, సైపి పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్ వంటి శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. బాలాజీనగర్‌లోని కృష్ణారెసిడెన్సీలో సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5 సంవత్సరాల పిల్లలు మొదలుకొని పెద్దవారు కూడా నేర్చుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు 99599-71679, 98494-90663 నంబర్లను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



జోనల్ కార్యలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఇళ్ల మధ్యలో హాస్టళ్లతో ఇబ్బందులు

- అక్రమ పీజీలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి

గచ్చిబౌలి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా ఇళ్ల మధ్య నిర్వహిస్తున్న హాస్టళ్లతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ సంక్షేమ సంఘాల జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి, కొండాపూర్ డివిజన్ల పరిధిలోని శ్రీరాంనగర్, అంజయ్యనగర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోని కాలనీల్లో ఇళ్ల మధ్య ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తూ స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు మండిపడ్డారు. కాలనీల్లో కో లివింగ్ పీజీలు, హాస్టళ్లు నిర్వహిస్తున్నారని, దీంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. హాస్టళ్ల నిర్వాహకుల నిర్లక్ష్యంగా మురుగునీటి, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు జోనల్ కమిషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అధికారులు దర్యాప్తు చేసి అక్రమంగా పీజీలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జోనల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని.. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకలు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కోసం పేదల కష్టాలు

- రేషన్ డీలర్ల చేతివాటంతో ఇబ్బందులు
- నిద్రావస్థలో యంత్రాంగం



రేషన్ షాపు వద్ద క్యూ కట్టిన లబ్దిదారులు (ఫైల్)

అల్లాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సబ్సిడీ లేదా ఉచిత బియ్యం పథకం తాలుకు లబ్ధిని నిరుపేదలు అందుకోలేక పోతున్నారు. డీలర్ల అత్యాశ, అధికారుల పర్యవేక్షణ రాహిత్యం వెరసి పేదవారు సర్కారు పథకాల నిరాదరణకు గురవుతున్నారు. దీంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాన్ని పూర్తిగా వినియోగించు కోలేకపోతున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డబడ్డట్టు బీపీఎల్ కుటుంబాలకు నిర్దేశించిన ఉచిత బియ్యం వారికి అందాలంటే డీలర్ల షరతులకు తలొ గ్గాల్సి వస్తోంది. డీలర్లు సమయపాలన పాటించక పోవటం, తూకాల్లో తక్కువ తూకం చేసి నేరుగా దోచేయటం, బియ్యం కావాలంటే ఇతరత్రా సరుకులకు లంకె పెట్టి అవి కొంటేనే బియ్యం ఇస్తామంటూ షర తులు పెడుతున్నారని తెల్ల రేషన్ కార్డు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమయపాలన పాటించని డీలర్లు

ప్రతి నెల 1వ తేదీ నుంచి 15 వరకు నిత్యం (శుక్రవారం మినహా) రోజూ ఉదయం 8 నుంచి 12 గంటల దాకా, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు షాపు తెరిచి ఉంచాల్సిన డీలర్లు సమయపాలన మాట అటుంచి కనీసం ఆయా తేదీల్లో షాపు తెరవటం లేదని రేషన్ కోసం ఎదురు చూస్తున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ షాపు మూసి ఉన్నపుడు డీలర్‌కు ఫోన్ చేస్తే స్టాక్ లేదని, అందుచేత మూసి ఉంచామని సమాధానం ఇస్తున్నారు.

తూకాల్లో తరుగు.. ప్రశ్నిస్తే విసుగు

కొందరు డీలర్లయితే తూకాల్లో మోసం చేస్తున్నారు. పది కిలోలకు ఒకటి నుంచి 3 కిలోల బియ్యం తక్కువ తూకం వేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. లబ్ధిదారులు ఎవరైనా ప్రశ్నిస్తే బియ్యం బస్తాల్లో తరుగు ఉంటుందని కొందరు డీలర్లు సమాధానమిస్తే మరి కొందరైతే ఉచితంగా తీసుకునే బియ్యానికి ఇలా ప్రశ్నిస్తారా ఇష్టం లేకపోతే మరో షాపునకు వెళ్లి తీసుకోవాలంటున్నారు. తూకం విషయాన్ని ఎత్తి చూపిన మరో వినియోగదారునికి ఓ డీలరయితే, మీకు సొంత ఇల్లు ఉంది కాదా మీకు తెల్ల రేషన్ కార్డు ఎందుకని ఎదురు ప్రశ్నిస్తున్నారని బాధితురాలు వాపోయారు.

ఇతర సరుకులకు బియ్యంతో లింకు

రేషన్ బియ్యం కావాలంటే ఇతర సరుకులు కొనాల్సిందేనని కొందరు డీలర్లు ఒత్తిడి చేస్తున్నారు. పోని నాణ్యత గల వస్తువులైతే కొందామనుకుంటే అది కూడా లేదని ఉప్పు, అప్పడాలు వంటివి ప్యాకెట్‌పై ఎంత గరిష్ఠ ధర ఉంటే అంతకు బలవంతంగా అంటగడుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

బియ్యం నాణ్యత అంతంతే

ఎప్పటిలాగే రేషన్ బియ్యం నాణ్యత తక్కువ. ఎప్పుడైనా సన్న బియ్యం వస్తే డీలర్లు వాటిని పక్కదారి పట్టిస్తున్నారే తప్పా రేషన్ కార్డు దారుడికి కొంత మేర సన్న బియ్యం ఇవ్వటంలేదని, తనకు ఇప్పటి దాకా ఒక్క సారి కూడా సన్న బియ్యం అందలేదని అల్లాపూర్‌కు చెంది ప్రకాష్ మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సన్నబియ్యంలో ఎక్కువ నూక ఉంటుందని లబ్ధిదారులు వాపోతున్నారు.

టెక్నికల్ సమస్యలు అదనం

ఇన్ని సమస్యలకు తోడూ అప్పుడప్పుడు సర్వర్ పని చేయటంలేదంటూ, ఓటీపీ రావటంలేదంటూ, ఐరీస్ సమస్యలు వంటి కారణాలతో కూడా కొంత మందికి రేషన్ లభించటం లేదు.

అందుబాటులోకి రాని అధికారులు

వినియోగదారుల సమస్యలపై అధికారుల వివరణకు ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా, సివిల్ సప్లయ్ వెబ్‌సైట్‌లో ఇచ్చిన నంబర్లకు కాల్ చేయగా ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం గమనార్హం.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని వినతి

గాజులరామారం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్వేనంబర్ 354లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమామహేష్ కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కలీల్‌ను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. గాజులరామారం సర్వే నంబర్ 307, 326, 342, 329లలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారులు ఆక్రమిస్తున్నారన్నారు. ఓ కబ్జాదారుడు సర్వేనంబర్ 354లో గల 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ రేకుల షీట్లను వేశాడన్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జంబు, ప్రభాకర్, వెంకటేష్, ఆదిత్య, కార్తీక పాల్గొన్నారు.

సుభాష్‌నగర్ డివిజన్‌లో 'స్వచ్ఛ భారత్'

జీడిమెట్ల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా సుభాష్‌నగర్ డివిజన్‌లోని ఎస్‌ఆర్‌నాయక్ నగర్, అపురూపకాలనీలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛభారత్‌ను బీజేపీ నాయకులు చేపట్టారు. డివిజన్ అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, పార్టీ మాజీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ఎంఎస్ వాసుతో కలిసి బీజేపీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు. కార్యక్రమంలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పచ్చదనంతో వాతావరణ సమతుల్యత

- చెట్ల పెంపకంతో వాతావరణ సమతుల్యత ఉంటుందంటున్న నిపుణులు
- నేడు ధరిత్రి దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం


భెల్ కాలనీలో ఏపుగా పెరిగిన చెట్లు

చందానగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): వాతావరణ సమతుల్యత లేమితో అతివృష్టి, అనావృష్టి, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయి. దీంతో మానవాళికి ఇబ్బందులు తప్పడంలేదు. సమతుల్య వాతావరణం కోసం చెట్లు పెంచడం, ప్లాస్టిక్ నిషేధం, ఇంకుడు గుంతల ఏర్పాటు, భూ తాపం చూడటం వంటి పలు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం ద్వారా భూమిని కాపాడుకోవచ్చని వారు సూచిస్తున్నారు. నేడు ధరిత్రీ దినోత్సవం కావడంలో మొక్కల పెంపకంతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో చెట్లు ఎక్కువగా ఉండటంతో ఇక్కడ వేసవిలోనూ చల్లటి వాతావరణం ఉంటుంది. నియోజకవర్గం పరిధిలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం, భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) కంపెనీ ప్రాంతాల్లో కాలాలకు అతీతంగా మంచి వాతావరణం ఉంటుంది. అయితే మాదాపూర్, మియాపూర్, కొండాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్లలో వాతావరణంలో తేడాలు ఉంటున్నాయి. ఈ ప్రాంతాల్లో జనసాంద్రత ఎక్కువగా ఉండడం ఓ కారణమైతే, కాంక్రీట్ జంగిల్‌గా ఉండటం, ఎక్కువగా వాహనాల రాకపోకలతో వేడి వాతావరణం ఉంటుంది. వర్షకాలంలో మాత్రం వాతావరణంలో పెద్దగా తేడాలు ఉండవని పలువురు చెబుతున్నారు.

పచ్చదనంతో చల్లటి వాతావరణం

కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సూమారు 2,340 ఏకరాల భూమి ఉండగా అందులో 1200 ఎకరాలకు పైచిలుకు పచ్చదనం ఉంది. భెల్ కంపెనీకి సూమారు 6వేల ఎకరాల భూమి ఉండగా అందులో 3,500 ఎకరాల్లో పచ్చదనం నిండి ఉంది. ఇక్కడ ఇంకుడు గుంతలు సూతం ఎక్కువగా ఉండడంతో వర్షం నీరు నేరుగా భూమిలోకి వెళ్లే అవకాశం ఉంది. ఈ కారణంతోనే ఈ ప్రాంతాల్లో మంచి వాతావరణం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లోనూ విరివిగా చెట్లను పెంచితే ప్రజలకు చల్లటి వాతావరణం అందుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

చెట్లను ఎక్కువగా పెంచాలి

రోజురోజుకు వాతావరణ సమతుల్యత లోపిస్తుంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే వివిధ ప్రాంతాల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. కాంక్రీట్ జంగిల్‌గా ఉన్న ప్రాంతాల్లో, వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న ఏరియాల్లో వేడి ఎక్కువగా ఉంటుంది. పచ్చదనం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సమతుల్య వాతావరణ ఉంది. అందుకే ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి ఆవరణలో సాధ్యమైనంతగా ఎక్కువ చెట్లను పెంచాలి.

\- రామస్వామియాదవ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ కన్వీనర్


రోడ్డును ఆక్రమించి భవనం పక్కన నిర్మించిన ప్రహరీ

రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

గచ్చిబౌలి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో రోడ్డును ఆక్రమించి ప్రహరీ నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బేగంపేటలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణిలో లింగంపల్లి గ్రామానికి చెందిన పలవురు యువకులు ఫిర్యాదు చేశారు. ప్రతివారం సర్కిల్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణిలో గత నెల రోజులుగా ఫిర్యాదు చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. రోడ్డును ఆక్రమిచిన వారిపై చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్మాణదారునికి వత్తాసు పలకడం ఏంటని వారు ప్రశ్నిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.


జనరల్ మేనేజర్ బ్రిజేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

గచ్చిబౌలి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని.. వేసవి నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ మెట్రో వాటర్ అధికారుకు కార్పొరేటర్ అమీద్ పటేల్ వినతిపత్రం అందజేశారు. సోమవారం పలు బస్తీలకు చెందిన నాయకులతో కలిసి మియాపూర్ డివిజనల్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ బ్రిజేష్ కుమార్‌ను కలిసి సమస్య గురించి వివరించారు. ముఖ్యంగా గచ్చిబౌలి వడ్డేర బస్తీ, రాజీవ్‌నగర్, అంజయ్యనగర్, సిద్దిఖ్‌నగర్, ప్రేమ్‌నగర్ బస్తీలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలకు పైప్‌లైన్ పనులు మంజూరైన నేపథ్యంలో వెంటనే ప్రారంభించాలని కోరారు. డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారిందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.


శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఇంజనీర్లు

నూతనంగా నియమితులైన ఇంజనీర్లకు శిక్షణ ప్రారంభం

రాయదుర్గం, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీలో నూతనంగా నియమితులైన ఇంజనీర్లకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. మొదటి బ్యాచ్‌కు ప్రారంభమైన శిక్షణ కార్యక్రమానికి డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతో పనిచేయాలని, విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దని సూచించారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ సేవలందించాలన్నారు.


ప్రేమ్‌కుమార్‌తో ఏపీ హజ్ కమిటీ సభ్యులు

కూకట్‌పల్లి జనసేన నేతను కలిసిన ఏపీ నాయకులు

హైదర్‌నగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌ను ఏపీ హజ్ కమిటీ సభ్యులు, జనసేన పార్టీ నాయకుడు అబిద్ మీర్జా, పార్టీ పొలిట్‌బ్యూరో మెంబర్ ఆరాంఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

రాయదుర్గం, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రాయదుర్గం మధురానగర్‌లో నివసిస్తున్న బహదూర్(49) ఓ హోటల్‌లో వంట పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నేపాల్‌కు చెందిన బహదూర్‌కు ఇద్దరు భార్యలు ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితం మధురానగర్‌కు వచ్చి చిన్న భార్యతో కలిసి నివసిస్తున్నారు. అతడి స్వగ్రామంలో మొదటి భార్య, ముగ్గురు పిల్లలు ఉంటున్నారు. తన ఊరిలో భూమి కొనేందుకు, ఇల్లు కట్టేందుకు, పిల్లల చదువు కోసం అప్పులు చేశాడు. అప్పు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి ఎక్కువ కావడంతో మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 2 గంటల సమయంలో తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్యహత్య చేసుకున్నాడు. దీనిపై మృతుడి మొదటి భార్య కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఫౌండేషన్ ప్రతినిధులు

వృద్ధాశ్రమం ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం

మియాపూర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్(సీఆర్‌ఫౌండేషన్) ఆధ్వర్యంలో నడుస్తున్న హోమ్ ఫర్ ఏజ్డ్‌లో మల్లంపాటి సోదరుల ఆర్థిక సాయంతో ఆశ్రమ వాసుల సౌకర్యార్థం సిమెంట్ రోడ్ నిర్మించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని చంద్ర రాజేశ్వరరావు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణ ఆవిష్కరించారు. అగస్త్య అగ్రో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లంపాటి మురళి, మల్లంపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సీఆర్‌ఫౌండేషన్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషకరమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యకలాపాలకు సహాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, చెన్నకేశవరావు, రజనీ, కల్పన, లలిత, సీనియర్ పాత్రికేయుడు ఏటీకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి కళ్లెదుటే చెరువులో దూకి కుమారుడి ఆత్మహత్య

- దంపతుల మధ్య గొడవలే కారణం

నిజాంపేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): తల్లి కళ్ల ఎదుటే చెరువుదూకి కన్నకొడుకు బలవన్మరణానికి పాల్పడ్డాడు. హఠాత్ పరిణామంతో మాతృమూర్తికి ఏం చేయాలో తెలియక విలవిలాడిన ఉదంతం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా హత్నూరుకు చెందిన వెంకటేష్(29) చెత్త సేకరణ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి భార్య శ్వేతతో పాటు తల్లిదండ్రులున్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో గొడవలు చోటు చేసుకుంటున్నాయి. సోమవారం ఉదయం తల్లితో కలిసి బాచుపల్లిలో ఉండే బంధువుల వద్దకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఉన్న బైరానీ చెరువులో తల్లి చూస్తుండగానే దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు డీఆర్ఎస్ బృందాలతో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇళ్ల మధ్యలో హాస్టళ్లతో ఇబ్బందులు

- అక్రమ పీజీలపై చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి


జోనల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

గచ్చిబౌలి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా ఇళ్ల మధ్య నిర్వహిస్తున్న హాస్టళ్లతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ సంక్షేమ సంఘాల జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి, కొండాపూర్ డివిజన్ల పరిధిలోని శ్రీరాంనగర్, అంజయ్యనగర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోని కాలనీల్లో ఇళ్ల మధ్య ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తూ స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు మండిపడ్డారు. కాలనీల్లో కో లివింగ్ పీజీలు, హస్టళ్లు నిర్వహిస్తున్నారని, దీంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. హాస్టళ్ల నిర్వాహకుల నిర్లక్ష్యంగా మురునీటి, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు జోనల్ కమిషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అధికారులు దర్యాప్తు చేసి అక్రమంగా పీజీలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జోనల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని.. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

- శేరిలింగంపల్లి సర్కిల్ ఉపకమిషనర్ సురేష్


ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్న ప్రజలు

గచ్చిబౌలి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని సర్కిల్ ఇన్‌చార్జి ఉపకమిషనర్ సురేష్ పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పలు సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అన్ని ప్రాంతాల్లో అక్రమ కట్టాడాలు జోరుగా సాగుతున్నాయని, ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు తమ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. చిన్నపాటి వర్షం పడితేనే రోడ్లపై నీరు నిలుస్తోందని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయంటూ వివిధ ప్రాంతాలకు చెందిన వారు చెప్పారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఉపకమిషనర్ సురేష్ సూచించారు. సమస్యలను పరిష్కరించి ఫిర్యాదుదారులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు.

చందానగర్ సర్కిల్‌లో..

చందానగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 7 ఫిర్యాదులు వచ్చాయి. టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి 5, శానిటేషన్ కు 1, రెవెన్యూ విభాగానికి 1 చొప్పున ఫిర్యాదులు అందినట్లు ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.

అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ సమీక్ష


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, వివేకాందనగర్, కూకట్‌పల్లి(పార్ట్) డివిజన్లలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఇతర విభాగాల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దని సూచించారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, అవసరం ఉన్న చోట కొత్త పనులకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలం వచ్చే లోపు అన్ని పనులను పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రోడ్ల మరమ్మతుల విషయంలో ఆలస్యం చేయ్యకుండా వెంటనే పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్‌గౌడ్, డీఈలు రమేష్, నిఖిల్, ఏఈలు రాజీవ్, శ్రావణి, సాయి ప్రసన్న పాల్గొన్నారు.


కాలనీవాసులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ డివిజన్ ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం ఫ్రెండ్స్ కాలనీలో పర్యటించి కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, మహిళలతో కలిసి చలో వరంగల్ పోస్టరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కర్రె జంగయ్య, హరినాథ్, మహిళ అధ్యక్షురాలు లలిత, నాయకులు ఐలేష్, చందర్, మట్టి శ్రీను, నగేష్, రమేష్‌గౌడ్, రెబ్బల రవి, పోచయ్య, పిట్ల రాజ్‌కుమార్, యాదగిరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

గాజులరామారం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్వేనంబర్ 354లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమామహేష్ కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కలీల్‌ను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. గాజులరామారం సర్వే నంబర్ 307, 326, 342, 329లలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారులు ఆక్రమిస్తున్నారన్నారు. ఓ కబ్జాదారుడు సర్వే నంబర్ 354లో గల 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ రేకుల షీట్లను వేశాడన్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జంబు, ప్రభాకర్, వెంకటేష్, ఆదిత్య, కార్తీక పాల్గొన్నారు.


లక్ష్మీగణపతిస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

ముగిసిన లక్ష్మీగణపతి ఆలయ బ్రహ్మోత్సవాలు

చందానగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండు రోజుల పాటు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. ముగింపు రోజు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన పూజల్లో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, రుద్రహోమం, మన్యసూక్త, సర్వసూక్త, నవగ్రహ హోమాలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం స్వామివారికి పుష్పాలంకరణ అనంతరం సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామికి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ రమణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు మురళీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.


శ్మశానవాటిక అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఎమ్మెల్యే చొరవతోనే అభివృద్ధి పనులు

- కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతోనే అభివృద్ధి పనులకు కావలసిన నిధులు మంజూరవుతున్నాయని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ముదిరాజ్ కులస్థుల శ్మశాన వాటికి అభివృద్ధికి రూ.15 లక్షలు మంజూరు కావడంతో సోమవారం ఆ పనులను కార్పొరేటర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్మశాన వాటికలను సందర్శించి వాటి అభివృద్ధికి నిధులు ఇవ్వాలని జడ్సీని కోరగా నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఆ నిధులతోనే పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రాము, కష్యరాజు, శ్రీను, కీర్తి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డు బోయినపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఓల్డు బోయినపల్లి డివిజన్‌లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు బస్తీలలో పాదయాత్రను చేపట్టినట్లు కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు.సోమవారం ఉదయం డివిజన్ పరిధి హస్మత్‌పేట, మాలబస్తీ, అబ్రార్‌నగర్ స్థానిక నాయకులతో కలిసి బస్తీల్లో పర్యటించి అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రెండు బస్తీలలో సరిపడా నీరు రావడం లేదని, లో ప్రెషర్ సమస్య, సీసీ రోడ్లు కావాలని, కొన్ని ప్రాంతాలలో వీధి దీపాలు కావాలని, మరి కొన్ని ప్రాంతాలలో సింగిల్ ఫేస్ నుంచి త్రీ ఫేస్‌కు మార్చాలని బస్తీ వాసులు కార్పొరేటర్‌కు విన్నవించారు. సమస్యలు విన్న కార్పొరేటర్ సంబధిత అధికారులకు సమస్యలను వివరించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ లైన్ ఇన్‌స్పెక్టర్ సురేష్ కృష్ణ, లైన్‌మెన్ మల్లేష్, రామారావు, వాటర్ వర్క్స్ విభాగం నుంచి లక్ష్మణ్, ఓం ప్రకాష్, రమేష్, శానిటేషన్ నుంచి చైతన్య, శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఎజాజ్, యూసూఫ్, అర్షద్, చాంద్, అనీఫ్, అప్సర్, ఉస్మాన్, అర్మాన్, హరినాథ్, జంగయ్య, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి పోచయ్య, మోహన్ ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను పారదోలుదాం

కాలుష్యాన్ని నియంత్రిద్దాం

● ఇదే మన ముందున్న లక్ష్యం ● నేడు ధరిత్రి దినోత్సవం

ధరిత్రికి, మానవుడికి వీడదీయరాని బంధం ఉంది. మనిషి జీవనానికి నివాసం.. ఆహారం ఉత్పత్తికి భూమి కీలకం. ఈ రెండు లేకుంటే మానవుడి జీవన గమనం కష్టతరం. కానీ మనం స్వార్థానికి భూమిలో కలిసిపోని ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నాం. పచ్చదనంతో కళకళలాడాల్సి ఉండగా.. ఇంధనం, రసాయనాలు ఉపయోగిస్తూ కాలుష్యంతో నింపేస్తున్నాం. అడవులు అంతరించే చేష్టలతో ప్రకృతి ప్రకోపానికి గురవుతున్నాం. అంతేనా పీల్చే గాలి, తాగే నీరు కాలుష్య కాసారంగా మారుతున్నాయి.. తినే ఆహారాన్ని కల్తీ చేసుకుంటున్నాం. ఇకనైనా స్వచ్ఛ, పచ్చదనం పరిఢవిల్లాలంటే మనం కొన్ని కఠిన నిబంధనలు పాటించాల్సిందే. అప్పుడే మనకు ధరిత్రికి మేలు.
నేడు ధరిత్రి దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

● స్వచ్ఛ, పచ్చదనం పరిఢవిల్లాలంటే కఠిన నిర్ణయాలు తప్పనిసరి

● ఈ ఏడాది థీమ్.. క్లీన్ ఎనర్జీ ..



కాలనీలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు



కలుషితమైన చెరువు

షాపూర్‌నగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ధరిత్రి దినోత్సవం 1970 నుంచి ఏప్రిల్ 22న ప్రపంచవ్యాప్తంగా జరుపుకొంటారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఉద్దేశం. అయితే వరదలు, కాలుష్యం, వాతావరణంలో మార్పులు, గ్లోబల్ వార్మింగ్ వంటివి భూమిని అనేక రకాల హాని కలిగిస్తున్నాయి. ఇప్పటికైనా పట్టించుకోపోతే రాబోవుతరాల వారు ఇబ్బందులు పడాల్సి వస్తుందని మేధావులు హెచ్చరిస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, స్వచ్ఛంద సంస్థలు ఇప్పటికే ఎర్త్‌డేపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. కాలనీలు, బస్తీలు, పారిశ్రామికవాడల్లో రసాయనాల వ్యర్థాలు, కాలుష్యం నిర్మూలనపై, మొక్కలు పెంచడంపై అవగాహన కల్పించనున్నారు. అందులో భాగంగా మైసమ్మగూడ మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సదస్సు నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నిర్మూలన, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ తదితరాల వాటిపై అవగాహన కల్పించనున్నారు.

వాతావరణంలో వచ్చే మార్పులపై...

మన పూర్వీకులు సేంద్రియ ఎరువులను ఉపయోగించి ఆరోగ్యకరమైన, బలవర్ధకమైన పంటలు పండించేవారు. ప్రస్తుతం రసాయన ఎరువుల వాడకం పెరిగిపోయి ప్రతీదీ కాలుష్యకారకంగా మారిపోయింది. విత్తనాలు, పండించిన పంటలు, తినే ఆహారం ఇలా మొత్తం కలుషితంగా మారిపోయాయి. రోజురోజుకూ ప్రకృతిలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్

ప్లాస్టిక్ కాలుష్యం మానవాళికి, భూగోళానికి ఎంత హానికలిగిస్తాయో తెలిసిందే. వాతావరణ మార్పులు, చెట్లు నాటడం వల్లకలిగే ప్రయోజనాలు, క్లీన్ ఎనర్జీ, జీవులను రక్షించడం వంటి అంశాలు గతంలో ఎర్త్‌డే థీమ్స్‌గా నిర్వహించారు. ఈసంవత్సరం ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్‌ను థీమ్‌గా నిర్వహించనున్నారు. 2040 నాటికి ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలకాలని 50పైగా దేశాలు తీర్మానించాయి. ఎర్త్‌డే నిర్వాహకులు మరో అడుగు ముందుకేసి 2040 నాటికల్లా అన్నిరకాల ప్లాస్టిక్ ఉత్పత్తులను 60శాతం తగ్గించాలని కోరుతున్నాయి. ప్రజలు స్వచ్ఛందగా ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకోవాలని సూచిస్తున్నారు.

● 1970లో ఎర్త్‌డే మొదలైన కొన్నేళ్లకే కొన్నిదేశాలు పర్యావరణ పరిరక్షణ ఏజెన్సీలను ఏర్పాటు చేసుకున్నాయి. అనేక పర్యావరణ చట్టాలను చేశాయి. క్లీన్ ఎయిర్ లాంటి వాటిని ఏర్పాటుచేసి వాటిని చెప్పుకోదగ్గ స్థాయిలో బలోపేతం చేశారు. మనరాష్ట్రం హరితహారం, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపడుతున్నాయి.

సదస్సు నిర్వహిస్తున్నాం



ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నాం. ప్రకృతిలో వస్తున్న మార్పులు, గాలి, ప్లాస్టిక్, పరిశ్రమలతో వచ్చే కాలుష్యం, నేడు ఆధునిక పద్ధతుల్లో సేద్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం.

-శివపార్వతి,
జాగృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు



అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సతీష్ బృందం

అధికారులపై చర్యలు తీసుకోండి

● ప్రజావాణిలో సతీష్ బృందం ఫిర్యాదు

నిజాంపేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలో ప్రభుత్వ భూమి సర్వేనంబరు 454లోని 300 గజాల స్థలాన్ని ఆక్రమించిన ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న కార్పొరేషన్ కమిషనర్, బాచుపల్లి తహసీల్దార్‌లపై తగిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ బృందం అడిషనల్ కలెక్టర్‌ను కోరింది. సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. ఆకృతి కన్‌స్ట్రక్షన్ వారు ప్రభుత్వ భూమిని ఆసరాగా చేసుకొని అపార్టుమెంట్ నిర్మాణం చేపట్టారన్నారు. ప్రభుత్వ భూమిని రోడ్డుగా చూపిస్తూ హెచ్ఎండీఏ ద్వారా అక్రమ అనుమతులు పొందినట్లు గతంలోనే హైకోర్టును ఆశ్రయించామన్నారు. దీంతో కమిషనర్ నివేదిక సమర్పించారని గుర్తుచేశారు. ఇప్పుడు ఇదే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మరోసారి హైకోర్టును మరోసారి ఆశ్రయిస్తామన్నారు. అమరేశ్వరి, శ్రీనివాస్, ఎల్ల స్వామి, రాములు, రాజు, మధు, భాస్కర్, చంద్రశేఖర్, చంద్రయ్య, నాగరాజు ఉన్నారు.



ఎల్‌ఓసీని అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం

షాపూర్‌నగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ షాపూర్‌నగర్‌కు చెందిన తాటి శ్రీనివాస్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. అతడికి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.50 లక్షల విలువైన ఎల్‌ఓసీని ఇప్పించామన్నారు. సీఎం సహాయనిధి పేద ప్రజలకు కొండంత అండగా మారిందన్నారు. నియోజకవర్గ ప్రజలు సీఎంఆర్ఎఫ్, ఎల్‌వోసీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తాం : డీసీ



డీసీ నర్సింహతో మాట్లాడుతున్న ఫిర్యాదుదారులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సాధ్యమైనంత త్వరలోనే పరిష్కారం చూపుతామని డీసీ నర్సింహ భరోసానిచ్చారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో పట్టణ ప్రణళికా విభాగానికి 3, ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగానికి ఒక్కో ఫిర్యాదు వచ్చిందన్నారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి 2, ఇంజినీరింగ్ విభాగానికి 4, విద్యుత్ విభాగానికి 2, రెవెన్యూ విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు ఏఎంసీ నర్సింగరావు తెలిపారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

శివాలయ వార్షికోత్సవాలు ప్రారంభం

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : గంగాలలిత కామేశ్వరి సమేత సిద్ధేశ్వరస్వామివారి ఆలయం 15వ వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ రింగురోడ్డులో ఉన్న ఈ దేవాలయంలో మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తారు. గణపతి హోమంతో పూజలు ప్రారంభం కాగా, ఈనెల 23వ తేదీ వరకు నిర్వహించనున్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త మురళి, ఆలయ కమిటీ, కాలనీ వాసులు ఉన్నారు.

తల్లి కళ్లెదుటే..

● చెరువులో దూకి కుమారుడి ఆత్మహత్య

● దంపతుల మధ్య గొడవలే ఘాతుకానికి కారణం

నిజాంపేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : తల్లి కళ్ల ఎదుటే చెరువులో దూకి కన్నకొడుకు బలవన్మరణానికి పాల్పడ్డాడు. హఠాత్ పరిణామంతో మాతృమూర్తికి ఏం చేయాలో తెలియక విలవిలాడింది. ఈ ఉదంతం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.... సంగారెడ్డి జిల్లా హత్నూరుకు చెందిన వెంకటేష్(29) చెత్త సేకరణ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి భార్య శ్వేతతో పాటు తల్లిదండ్రులున్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో గొడవలు చోటు చేసుకుంటున్నాయి. సోమవారం ఉదయం తల్లితో కలిసి బాచుపల్లిలో ఉండే బంధువుల వద్దకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఉన్న బైరానీ చెరువులో తల్లి చూస్తుండగానే దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు డీఆర్ఎస్ బృందాలతో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

24 నుంచి చిత్రలేఖనంలో శిక్షణ

నిజాంపేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో చిత్రలేఖనంలో వేసవి శిక్షణ తరగతులు ఈ నెల 24 నుంచి మే 20 వరకు నిర్వహిస్తున్నామని సంస్థ నిర్వాహకుడు సత్యవోలు రాంబాబు తెలిపారు. ఇదే రోజు నుంచి మొదలయ్యే కార్యక్రమంలో డ్రాయింగ్ వాటర్ కలర్, పెయింటింగ్, ఆయిల్ పెయిటింగ్ ఆక్రిలిక్ కలర్‌పెయింటింగ్, ప్రొట్రైట్ డ్రాయిం గ్, అనాటమీ డ్రాయింగ్, నైఫ్ పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్ వంటి శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. బాలాజీనగర్‌లోని కృష్ణారెసిడెన్సీలో సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5 సంవత్సరాల పిల్లలు మొదలుకొని పెద్దవారు కూడా నేర్చుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు 99599-71679, 98494-90663 నంబర్లను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రజతోత్సవ సభకు తరలిరండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ తన క్యాంప్ కార్యాలయంలో ఉద్యమనాయకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కేసీఆర్ నిర్వహించే సభకు నియోజవర్గంలోని మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ నాయకులు సిద్దిరాములు, సుధాకర్‌గౌడ్, మధుసూదన్‌రావు, నరేందర్‌రెడ్డి, ఎల్లగౌడ్, అనిల్, మహేష్, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశం

గాజులరామారం: తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపిన పార్టీ బీఆర్ఎస్‌యేనని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ దృష్ట్యా గాజులరామారం డివిజన్‌లోని యండమూరి ఎన్‌క్లేవ్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. స్వరాష్ట్ర సాధనతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని కేసీఆర్ నమ్మి, తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి, రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపిన నేత కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయరాం రెడ్డి, శ్రీనివాస్, నాయకులు కస్తూరి బాలరాజు, కమలాకర్, చెట్ల వెంకటేష్, ఎండీ మసూద్, ఇమ్రాన్‌ఖాన్, తెలంగాణ సాయి, నాగభూషణ్, ఊర్మిళ, అనిత, సాజీదా పాల్గొన్నారు.

దుండిగల్‌లో...

దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలో ఉన్న బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు. వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు

బాధిత కుటుంబాలకు అండగా టీఎస్‌యూటీఎఫ్

● సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్

దుండిగల్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : ఒకరి కోసం అందరం.. అందరి కోసం ఒకరం అనే నినాదంతో ఏర్పడిన కుటుంబ సంక్షేమ నిధి టీఎస్‌యూటీఎఫ్ అని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు. కుత్బుల్లాపూర్ మండలంలోని షాపూర్‌నగర్‌లో రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బ్యూలా స్మారక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డబ్ల్యుఎఫ్ సభ్యులు 38 మంది ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు రూ.6 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఓటా ప్రధాన కార్యదర్శి మాణిక్ రెడ్డి, విద్యాధికారి విజయకుమారి, ఎంఈఓ జెమిని కుమారి, ప్రభాకర్, జయసింహారెడ్డి, మదన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

నిజాంపేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతులను సోమవారం అందజేశారు. ప్రతిభ కనబరిచిన ప్రగతినగర్‌లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రం, నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ప్రగతినగర్ అధ్యక్షుడు సీహెచ్ కామయ్య, సభ్యులు శేషగిరి రావు ఆధ్వర్యంలో కార్యక్రమం

సివిల్ ఇంజినీర్‌కు వేతనం అందజేత

షాపూర్‌నగర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): సివిల్ ఇంజినీరింగ్‌కు రావలసిన వేతనాన్ని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మికనాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అందజేశారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయిన మాట్లాడారు. అరుణ్ ప్రాజెక్టు మార్క్ ఇంజినీరింగ్‌లో సివిల్ ఇంజినీర్‌గా రామ్మోహన్ పనిచేస్తున్నాడన్నారు. ఆ సంస్థ 2024 నుంచి వేతనం ఇవ్వడం లేదని తనను కలిసి ఆవేదన వెలిబుచ్చాడన్నారు. దీంతో పరిశ్రమ మేనేజర్‌ను పలుమార్లు కలిసి రూ. 80వేల వేతనాన్ని ఇప్పించినట్లు తెలిపారు. రవిసింగ్‌కు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

● బతుకు బండి



బైక్‌ను మూడు చక్రాల బండిగా మార్చారు. ఒక మినీ దుకాణాన్ని ఏర్పాటు చేసుకునేంతలా తీర్చిదిద్దారు. సామగ్రితో నేరుగా ఇంటి ముందుకు వచ్చి అమ్మకాలు చేస్తున్నారు. ఇందులో దొరికే ఏ వస్తువైనా రూ.100 అంటూ విక్రయిస్తున్నాడు మధు. అతను ఓ కూలీ. సొంతూరులో ఉపాధి లేక పట్టణానికి వలసొచ్చి దొరికిన పని చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజంతా కష్టపడి విక్రయిస్తే యజమాని కమీషన్ పైసలు ఇస్తాడని చెబుతున్నాడు.

-షాపూర్‌నగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి)



మాట్లాడుతున్న విద్యాధికారి జెమిని కుమారి

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ఉపాధ్యాయులు విలువ ఎంతో విశిష్టమైనదని కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గురుమూర్తినగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో 10 ఏళ్లుగా పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు సీహెచ్ సుదర్శన్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ సోమవారం గాంధీనగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్రమానికి మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. సుధాకర్‌రెడ్డి, విశ్రాంత ఎంఈఓ ఆంజనేయులుతోపాటు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నాలుగు దశాబ్దాలుగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఆయా ప్రాంతాల్లో పాఠశాలల్లో సుదర్శన్‌రెడ్డి విధులు నిర్వహించి, ఎంతోమంది విద్యార్థులను సన్మార్గంలో నడిపించారన్నారు. అనంతరం ఆయన్ను విద్యా కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ మహ్మద్ జాకీర్, మేడ్చల్ జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు జయసింహారెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌రాములు , ఎంఎల్‌ఓ రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడికి మూర్ఛ

● యువకుడి అప్రమత్తతతో నిలిచిన ప్రాణం



ఆంజనేయులుకు సపర్యలు చేస్తున్న రాజు తదితరులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య కార్మికుడికి మూర్ఛ రాగా ఓ యువకుడి అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. విషయానికొస్తే.. గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన ఆంజనేయులు (48) కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం పరిధిలో పారిశుధ్య కార్మికుడిగా కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. రోజులాగే సోమవారం కూడా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ముద్దాపురం కాలనీలో విధులు నిర్వహిస్తున్నాడు. ఉదయం 6 గంటలకు వచ్చిన అతను 11 గంటల వరకు పనుల్లో నిమగ్నమయ్యారు. ఒక్కసారిగా మూర్ఛ రావడంతో రోడ్డు పక్కన పడిపోయాడు. అటుగా వెళ్తున్న రాజు అనే యువకుడు గమనించిన చేతిలో ఇనుప చువ్వ పెట్టగా స్పృహలోకి వచ్చాడు. సమయానికి రాజు గమనించడంతోనే ప్రాణాలు దక్కాయి. ఈ విషయంపై స్థానిక ఎస్ఎఫ్ఏ జానకిని వివరణ కోరగా తాను తమ పరిధిలో పని చేయడని దాటవేసే ప్రయత్నం చేశారు.



ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని వినతి

గాజులరామారం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్వేనంబర్ 354లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమామహేష్ కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కలీల్‌ను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. గాజులరామారం సర్వే నంబర్ 307, 326, 342, 329లలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారులు ఆక్రమిస్తున్నారన్నారు. ఓ కబ్జాదారుడు సర్వేనంబర్ 354లో గల 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ రేకుల షీట్లను వేశాడన్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జంబు, ప్రభాకర్, వెంకటేష్, ఆదిత్య, కార్తీక పాల్గొన్నారు.

సుభాష్‌నగర్ డివిజన్‌లో 'స్వచ్ఛ భారత్'

జీడిమెట్ల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా సుభాష్‌నగర్ డివిజన్‌లోని ఎస్ఆర్‌నాయక్ నగర్, అపురూపకాలనీలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛభారత్‌ను బీజేపీ నాయకులు చేపట్టారు. డివిజన్ అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, పార్టీ మాజీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు ఎంఎస్ వాసుతో కలిసి బీజేపీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో సోమవారం శుభ్రం చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.